**Hon'ble Governor of Telangana and Lt Governor of Puducherry, Dr. Tamilisai Soundararajan blessed the occasion of white coat Ceremony in AIIMS Bibinagar.**

# వైద్య సేవల పట్ల దృష్టి సారించాలి

బీబీనగర్ మార్చి 12(ప్రభ న్యూస్): వైద్య వృత్తిలో మనస్ఫూర్తిగా సంతోషంతో వైద్య సేవలు అందించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్ వైద్య విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని బీబీనగర్ ఆలిండియా మెడికల్ సైన్స్ కళాశాలలో 2021-22 వైద్య విద్యార్థుల బ్యాచ్ వైట్ కోట్ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, వైద్య రంగంలో వినియోగించే తెల్ల కోటు సేవా రంగానికి, స్వచ్ఛతకు, పరిశుభ్రతకు చిహ్నమని అన్నారు. మనస్ఫూర్తిగా సంతోషకరమైన వాతావరణంలో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి అనుభవాలను, తన మాతృమూర్తి వైద్య వృత్తి పట్ల గౌరవంతో తనను తెల్ల కోట్ లో డాక్టర్ గా చూడాలనే కోరికను నెరవేర్చానని అంటూ, తాను వైద్య వృత్తిలో ఎదుర్కొన్న అనుభవాలను



ఎయిమ్స్ అధికారులతో కలిసి మొక్కలు నాటుతున్న గవర్నర్

విద్యార్థులతో పంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవల పట్ల దృష్టి పెట్టాలని, పేషెంట్ల పట్ల అంతఃకరణ శ్రద్ధ వహించి సేవలు అందించాలని, కొత్తగా వైద్య రంగంలోకి వస్తున్న మీరు పేషెంట్లకు అందించే చికిత్స పట్ల వారికి అవగాహన కలిగించాలని, మీరు నేర్చుకున్న విషయాల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రధానమంత్రి వైద్యరంగం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పట్ల శ్రద్ధతో వైద్య ఎయిమ్స్ లో వైద్య అధ్యాపకులను, వసతులను పెంచడం జరిగిందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో చేపట్టిన వైద్యసేవలు ప్రపంచంలోనే పెద్దవని, జన ఔషధ్ ద్వారా తక్కువ ధరలో మందులు లభిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో మంచి వైద్య సేవలు అందుతున్నాయని, తెలంగాణకు ఎయిమ్స్ గౌరవ చిహ్నమని అన్నారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా నేతృత్వంలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో వైద్యరంగంలో ఎయిమ్స్ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఎయిమ్స్ ద్వారా అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ వివరించారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర గవర్నర్ ఎయిమ్స్ ఆవరణలో మొక్క నాటారు. తొలుత ఎయిమ్స్ లో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి రాష్ట్ర గవర్నర్ కు గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీ.సి.పి. నారాయణ రెడ్డి, భువనగిరి ఆర్డీవో భూపాల్ రెడ్డి, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, ప్రొఫెసర్స్ సంగీతా సంపత్, నితిన్ అశోక్, వైద్య అధికారులు డాక్టర్ శ్యామల, మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సామాజిక కార్యకర్త గూడూరు నారాయణరెడ్డి, ప్రొఫెసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sun, 13 March 2022
https://epaper.prabhanews.com/c/66784103

said a vaccine

# Gov. for better health services in rural areas

**DC CORRESPONDENT**
**HYDERABAD, MARCH 12**

Governor Dr Tamilisai Soundararajan on Saturday called for the better promotion of awareness and medical services in rural areas.

Speaking at the 'White Coats' ceremony held at the All India Institute of Medical Sciences (AIIMS), Bibinagar, she said this was important so as to enable people in rural areas to fight diseases. She emphasised on the need to provide good medical services in the rural areas.

She exhorted the medical students to respect the white coat and inculcate the spirit of commitment towards the profession and service to the most deserving and needy, especially those from the downtrodden sections.

Referring to the increase in the number of medical seats in the country, she thanked Prime Minister Narendra Modi for his efforts to establish AIIMS in all states and sanctioning a medical college for each district in the country.



Dr Tamilisai Soundarajan

**THE GOVERNOR** exhorted the medical students to respect the white coat and inculcate the spirit of commitment towards the profession and service to the most deserving and needy.

# ఎయిమ్స్ తెలంగాణ ప్రజలకు గొప్ప వరం

- విద్యార్థులు సేవ దృక్పథంతో వైద్యవృత్తిని నిర్వహించాలి
- తెల్లకోటు.. సామాజిక సేవా, స్వచ్ఛతకు చిహ్నం
- గ్రామీణ ప్రజలకు స్వచ్ఛందంగా వైద్యసేవలందించాలి
- ఎయిమ్స్ విద్యార్థులతో వైద్య వృత్తిలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్న గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎయిమ్స్ అధికారులు

**భువనగిరి/బీబీనగర్ (కిరణాలు) :** వైద్య వృత్తిని వ్యాపారాత్మకంగా కాకుండా సేవా దృక్పథంతో నిర్వహిస్తూ నిరుపేదలకు స్వచ్ఛందంగా వైద్య సేవలందించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ వైద్య విద్యార్థులకు సూచించారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని ఆలిండియా మెడికల్ సైన్స్ కళాశాలలో 2021-22 వైద్య విద్యార్థుల బ్యాచ్ వైట్‌కోట్ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైద్య రంగంలో వినియోగించే తెల్లకోటు సేవారంగానికి, స్వచ్ఛతకు, పరిశుభ్రతకు చిహ్నమనే ఈ విషయాన్ని ప్రతి వైద్య విద్యార్థి గుర్తించాలన్నారు. వైద్య విద్యార్థులు తమ వృత్తిని దైవంగా భావించి మనస్ఫూర్తిగా సంతోషకరమైన వాతావరణంలో వైద్య సేవలందించినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తన చిన్ననాటి అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, తన మాతృమూర్తి వైద్య వృత్తిపట్ల గౌరవంతో తనను తెల్ల కోటులో డాక్టర్‌గా చూడాలనే కోరికను నెరవేర్చాలనే పట్టుదలతో వైద్య విద్యనభ్యసించడం జరిగిందని పేర్కొన్నారు. తాను వైద్య వృత్తిలో ఎదుర్కొన్న అనుభవాలను విద్యార్థులతో ఆమె పంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వైద్యులను భగవంతుడితో పోల్చుకుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా వైద్య సేవల పట్ల దృష్టి పెట్టాలని విద్యార్థులను కోరారు. రోగుల పట్ల అంతఃకరణ శ్రద్ధ వహించి సేవలు అందించాలని, కొత్తగా వైద్య రంగంలోకి వస్తున్న మీరు పేషెంట్లకు అందించే చికిత్స పట్ల వారికి అవగాహన కలిగించాలని, మీరు నేర్చుకున్న విషయాల పట్ల సిన్సియర్‌గా ఉండాలని గవర్నర్ తమిళ సై విద్యార్థులకు సూచించారు. ప్రధానమంత్రి వైద్యరంగం అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్య అధ్యాపకులను, వసతులను పెంచడం జరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో చేపట్టిన వైద్యసేవలు ప్రపంచంలోనే గొప్ప సేవలని,జన ఔషధ్ ద్వారా తక్కువ ధరలో మందులు లభిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ ప్రాంతంలో నాణ్యమైన వైద్య సేవలందుతున్నాయని ఆమె తెలిపారు. తెలంగాణకు ఎయిమ్స్ గౌరవ చిహ్నమన్నారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా నేతృత్వంలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో వైద్యరంగంలో ఎయిమ్స్ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఎయిమ్స్ ద్వారా అందుతున్న వైద్య సేవలను సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ వివరించారు. ఈకార్యక్రమం అనంతరం రాష్ట్ర గవర్నర్ ఎయిమ్స్ ఆవరణలో మొక్క నాటారు.తొలుత ఎయిమ్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాష్ట్ర గవర్నర్‌కు గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీపీ నారాయణరెడ్డి, భువన గిరి ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్ నారంగ్, ప్రొఫెసర్స్ సంగీతా సంపత్, నితిన్ అశోక్, సామాజిక కర్త గూడూరు నారాయణరెడ్డి, ప్రొఫెసర్లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్





గవర్నర్ తమిళిసైని సన్మానిస్తున్న ఎయిమ్స్ అధికారులు



హాజరైన ఎయిమ్స్ కళాశాల విద్యార్థులు

# వైద్య వృత్తి కష్టమైనా డిప్రెషన్ వద్దు

## ఏయిమ్స్ తెలంగాణ ప్రజలకు గొప్ప వరం

- విద్యార్థులు సేవ దృక్పథంతో వైద్యవృత్తిని నిర్వహించాలి
- తెల్లకోటు సామాజిక సేవా, స్వచ్ఛతకు చిహ్నం
- ప్రధానంగా గ్రామీణ ప్రజలకు స్వచ్ఛందంగా వైద్య సేవలందించాలి

ఏయిమ్స్ విద్యార్థులతో వైద్య వృత్తిలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్న గవర్నర్ తమిళి సై సౌందర రాజన్



గవర్నర్ తమిళిసైని సన్మానిస్తున్న ఏయిమ్స్ అధికారులు

వైద్య వృత్తి కష్టమైనా డిప్రెషన్ కి గురికావద్దని వైద్యవిద్యార్థులకు సూచించారు తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. బీబీనగర్ ఎయిమ్స్ లో 2021 - 2022 ఎంబీబీఎస్ బ్యాచ్ విద్యార్థులకు వైట్ కోట్ సెరిమోనీ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ వైద్యవిద్యార్థులకు హితోపదేశం చేశారు.

# ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ

- మెడికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్న మోడీ: గవర్నర్
- ఎయిమ్స్ కాలేజీ వైట్ కోట్ కార్యక్రమంలో పాల్గొన్న తమిళిసై
- సీఎం త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష




మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

**యాదాద్రి, వెలుగు**: పల్లెల్లో మెడికల్ ట్రీట్ మెంట్ అవసరాన్నిగుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. మెడికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారని గవర్నర్ తమిళి సై అన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్‌ను బలోపేతం చేస్తున్నారని చెప్పారు. ఎయిమ్స్ తెలంగాణకు గౌరవ చిహ్నామని అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాకు మెడికల్‌కాలేజీ ఏర్పాటు చేయాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నారని, పీజీ సీట్లను పెంచారని తెలిపారు. శనివారం యాదాద్రి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ కాలేజీలో జరిగిన 2021-22 బ్యాచ్ మెడికల్ స్టూడెంట్స్ వైట్ కోట్ సెర్మనీకి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం చేపట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ ప్రోగ్రామ్ అని తమిళిసై అన్నారు. కేంద్రం జన్ ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరకే మందులు అందజేస్తోందని చెప్పారు. తన తల్లి కోరిక మేరకే తాను డాక్టర్ అయ్యానని తెలిపారు. తాను గైనకాలజిస్ట్ గా, తన భర్త నెఫ్రాలజిస్టుగా సేవలు అందించామని పేర్కొన్నారు. కాగా, సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.

**పల్లెల్లో సేవలందించాలే...**

డాక్టర్లుగా బాధ్యతలు చేపట్టినంక పల్లెల్లో సేవలందించాలని మెడికల్ స్టూడెంట్లకు గవర్నర్ సూచించారు. పిల్లలు బలంగా పుట్టాలంటే, గర్భిణులు తప్పనిసరిగా ఐరన్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. అనంతరం ఎయిమ్స్ ప్రగతి రిపోర్టుపై అధికారులు వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. భవిష్యత్తులో ఎయిమ్స్ ఎలా ఉండబోతోందో, ఎలాంటి సేవలు అందించనుందో గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తదితరులు పాల్గొన్నారు.

V6 వెలుగు Sun, 13 March 2022
https://epaper.v6velugu.com/c/66785057

# Governor asks new docs to focus on rural healthcare

EXPRESS NEWS SERVICE
@Hyderabad



Governor Tamilisai Soundararajan at the AIIMS White Coats Ceremony in Bibinagar on Saturday

GOVERNOR of Telangana Tamilisai Soundararajan on Saturday called for raising awareness of medical services in rural areas. She was speaking at the White Coats Ceremony held at the All India Institute of Medical Sciences (AIIMS), Bibinagar, here. The Governor herself is a gynecologist.

Addressing the graduates, she said that it was important to create better medical awareness among the rural people in order to enable them to fight diseases. She emphasized on the need to provide the best medical services in rural areas as part of tertiary medical care.

She exhorted the medical students to respect the white coat and inculcate the spirit of commitment towards the profession and service to the most deserving and needy.

"White Coat symbolizes service, responsibility, research, and purity. You are all must be proud to have studied at a prestigious medical college. I hope you all will live up to the expectations of the profession and the society," she added.

# Guv exhorts doctors to focus on patient care

Participating in White Coat ceremony of 2020-21 batch MBBS students at AIIMS in Bibinagar, Tamilisai Soundararajan stressed the need to improve medical services in rural areas

**PNS** ■ YADADRI-BHONGIR

Governor Tamilisai Soundararajan on Saturday exhorted the doctors to focus on patient care with high standards of sincerity and integrity. She stressed the need to improve the medical services in rural areas.

Attending as chief guest in White Coat ceremony of 2020-21 batch of MBBS students in AIIMS at Bibinagar, Soundararajan pointed out that Prime Minister Narendra Modi is keen on setting up more medical colleges to ensure healthcare facilities in rural areas also. Ayushman Bharat was aimed at providing free access to health insurance coverage for those with low income. She dwelt on the importance of white coat.



Governor Tamilisai Soundararajan participating in White Coat ceremony of 2020-21 batch of MBBS students in AIIMS at Bibinagar on Saturday

The Governor said she was keen to serve people. She advised to the students to serve the poor with humility. She praised the Prime Minister for opening the national-level medical institute in rural area, Bibinagar. Director of AIIMS, Bibinagar, Vikas Bhatia said Bibinagar AIIMS consisted of 90 faculty members, 204 MBBS students of three batches, 119 nursing officers and 38 senior residents. Outpatient Department Services began in AIIMC from June 2, 2020, he said.